# ఆకలిమంట

* భాస్కర్ *

*

ఫళఫళ మంటూ తెల తెల వారింది. భాగ్య వంతులు తమ మేడలపై కూర్చుని కమ్మటి కాఫీని కొద్ది కొద్దిగా గోలుచు న్నారు. సామాన్యులు చల్ది మస్తుగా ఆరగిస్తు న్నారు. విద్యార్థులు వుషారుగా హోటల్ కెళ్లి వెచ్చటి పదార్థములను కరకరలాడిస్తున్నారు. యువకులు యిస్త్రీ మడతలు కట్టుకొని, కళ్లకద్దాలు తగిలించుకొని, చెక్కిళ్ల కిల్లీ బిగించి, నోట సిగరట్ షోగ్గా పెట్టుకొని టక్ టక్ మని ప్రపంచములో కరువు వచ్చిన సంగతి, తెలియదు పాపం! తమతోటి సోదరులు తింటానికి తిండిలేక, త్రాగటానికి గంజిలేక, కట్టడానికి బట్టలేక అల్లాడిపోతున్నారనే సంగతి స్వార్థపరులైన యీ భాగ్యవంతుల కేం తెలుసు? ఒకనాడు భాగ్య భోగములతో తులదూగిన మనదేశం నేడు గర్భదరిద్రదేశం అయినది. ఎటు చూసినను ఆకలి మంటచే అల్లాడే దరిద్రులే. అరిపోయిన రక్తముతో ముడతలు పడి చిక్కి శల్యములైన వ్యక్తులే! యిటువంటి దరిద్రులను ఆదరించి గుక్కెడు గంజిపోసే పుణ్యవాసులు లేరీ! ధన మదాంధులైన జమీందారులు హాయిగా పంచపక్వ పరమాన్నములు ఆరగించి తమ కారులలో విహారములు సల్పుచున్నారు —కాని— వారికి క్షుద్రజీవుల హాహాకారములు వినబడుట లేదు, వినబడవు. ... వారికి రేసు గుఱ్ఱముల కాళ్ల చప్పుడు; క్లబ్బులలోని పేకాట ధ్వనులు! రేడియో గాన మాధుర్యములు; ప్రియురాలి ప్రేమ పల్కులు వినబడుతున్నాయి. భారతదేశం నానాటికి క్షుద్ర జీవుల కాటపట్టయి కూర్చుంది. ...ఎంత కాలం విహారం సల్పుతుందో కదా యీ కరువు దేవత?—మిట్ట మధ్యాహ్నం! మండు టెండ! మర్మస్థానం మాత్రం మూయబడిన గోచీ; ఆకలి మంటలచే హరించి పోయిన దేహంతో; గుంటలు పడ్డ కళ్లతో; తాటె టెంక వలెనున్న తలతో; ఒక చేత కఱ్ఱ నూతగొని రెండవ చేత బిక్షపాత్ర (మట్టిది) చేకొని యొక బిక్షగాడు ఆ మేడముందు ఆగి

"అమ్మా! బిక్షమమ్మా! పది దినముల నుండి తిండిలేదు. ప్రాణం పోతూంది తల్లీ! ఒకముద్ద వేయించండి పుణ్యం వుంటుంది. మీకడుపున పుడతా అని ప్రాధేయపూర్వకంగా అడుగుతున్నాడు. అంత నా యింటనున్న యిల్లాలు చరచర నడచి బయటకు వచ్చి చురచుర చూస్తూ "పో" అంది.

"అమ్మా! అట్లా అంటె మాబోటివారి గతి ఏంకావాలి కొద్ది గంజి పోయించండమ్మా!"

"పొమ్మంటం నీకు కాదూ? గాడిదకొడకా! నీకోసం యిచ్చట వండుకొని కూర్చున్నా ననుకున్నావా? పో!"

"అయ్యో! తల్లీ గుక్కెడి గంజి పోయి తల్లీ! గొంతు కొర్చుకొనిపోతూంది."

"గంజీలేదు—గింజీలేదు"

"చచ్చిపోతున్నాను తల్లీ !"

"నీవు చస్తే లోకానికేమీ లోటులేదులే! నీవంటి దరిద్రపు వెధవలు చస్తే యీ కరువన్నా పోతుంది" అని వెళ్లి తలుపేసుకుంది. పాపం! ఆ బిచ్చగాడు చేసేదిలేక నడవలేక నడవలేక నడుస్తూ ఒక బావివద్దకు చేరి, చేదడు నీళ్లు త్రాగి అమ్మయ్యా! అని వగర్చి కఱ్ఱ ఆధారంతో యింకొక యింటివద్దకు వెళ్లి "అమ్మా! కొద్ది గంజిపోయించండి." అన్నాడు. ఆ యింటి యజమాని బయటకువచ్చి "యిచ్చట నిన్ను కన్నతల్లి లేదు. నీకు మస్తుగా తిండిపెడుతానికి వెళ్లు! వెళ్లు!"

తండ్రీ! అకలిమంటచే ప్రేగులు మాడిపోతున్నాయి. 10 దినములనుండి తిండిలేదు. కొద్ది గంజిపోయించండి బాబయ్యా" అన్నాడు.

"ఏఛ్ఛేవ్! నడవ్వోయ్" కూలి చేసుకోలేవూ యిచ్చటనీయబ్బ సొమ్ముందని వచ్చావా? ॥ పో, పొమ్మని గదిమాడు ఎంత కర్కశహృదయమా ధనికునిది.

ఎంతపాషాణపుట్టుక పుట్టాడు! —మ[illegible]చ్చగాడు. యిట్లా ఆ దరిద్రుడు ఎక్కెగుమ్మం దిగేగుమ్మం ఎన్ని గుమ్మాలెక్కాడో లెక్కలేదు. అంటె లెక్కలే నన్నిగుమ్మాలెక్కాడన్నమాట! అందరూపొమ్మన్న మాటేగాని ఒక్కడైనా గుక్కెడుగంజి పోసి పుణ్యముకట్టుకున్నవాడు లేడు. తన పెంపుడు కుక్కలకు పెట్టిన ఆహారం అవితినగా మిగిలిన ఎంగిలిని కూడా ఎవరూ ఆదరిద్రునికి పెట్టలేదంటె మీరలా ఆశ్చర్య పడనవసరంలేదు. అట్లా ఆ బికారి 8 గంటలవరకు తిరిగాడు, అతనిలోని జీవాలు ఆకాశవీధిలోనికి తేలి పోటానికి సిద్ధంగా వున్నాయి. కళ్లు గిర గిర తిరుగుతున్నాయి. ప్రేవులు మాడి పోతున్నాయి. అటు యిటు ఆశగాచూశాడు, ఏంకనుపించిందో? ఆశే కళ్లు తళ్‌ మని మెరిశాయ్!! ఓపిక తెచ్చుకొని శరీరాన్నీడ్చుకుంటూ చెట్టువద్దకు వెళ్లాడు. అచ్చట ఒక ధనమదాంధుడు తన కారులో కూర్చుని షోగ్గా ఫలహారం చేస్తున్నాడు. మనబికారి కాలేకడుపుని పట్టుకొని "బాబూ! దయవుంచి కొద్ది నాచేతులో విదపండి" అపిశాచి "పోడా! పోడా! పైతికారి!!" అని గదిమాడు. ఆకలిమంట! అందుచేమరల చేయిచాపాడు. కారులో కూర్చున్న నరరూపరాక్షసుడికి ఎక్కడలేని కోపంవచ్చింది. తన చేతి కొరడు తీసుకొని కారుదిగి టపీమని ఆ నిర్భాగ్యుని కసితీరా కొట్టుతున్నాడు. అయ్యో! ఎందు కట్లా కొడతావని మందలించాడో మానవుడు. కాని—అబీదవాని ప్రాణాలప్పటికేఆకాశానికెగసినై! ఆదుర్మార్గుడుకి అదేం తెలియలేదు. మళ్లీకొట్టాడు. ఆకలిమంట చే ఆహుతియైన ఆ బిచ్చగానికళేబరం భువినొరిగింది—

" మర్గయా !"అని ఒక సకిలింపు సకిలించి కారుతోలుకొని పోయాడా పిశాచి! ఎంత స్వార్థం! ఎంత మోసం! తోటిసోదరుడ్ని కొట్టి చంపాడు. అతని శరీరం అదుమ్ములో కలసిపోయింది. తరువాత పాకీవాళ్లు శవాన్ని తీసుకొనివెళ్లి నక్కలకు ఫలహారం వేశారు. కాని ఆనక్కలు రక్తమాసంలేని ఆశవం వంకైనా చూడలేదు ——


## అజంతా చిత్రాలు!



ఆనాడు యేనాడో వ్రాసిన అజంతా చిత్రాల లోని స్త్రీలు అందగత్తెలు. ఆ అందచందాలు ఆ కళా కోమలత్వాలు యీనాటి మహిళా మండలిలో అరుదు. మాతృత్వానికి అర్హత నిచ్చే పరిపూర్ణారోగ్యం ఈనాటి స్త్రీలలో లోపించింది. విడువకుండా "అరుణ" వాడితే ప్రత్యేకంగా స్త్రీలకు యేర్పడే గర్భ సంబంధమయిన రుగ్మతలు అన్నీ తప్పకుండా అంతరిస్తవి. పరిపూర్ణారోగ్యం లభ్యమౌతుంది.

# అరుణ

ఋతు సంబంధ దోషాలను అద్భుతంగా నివారించి, ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనం.

(అన్ని మందుల షాపులలోనూ దొరకును)

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,
79, గోపతి నారాయణచెట్టి రోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు.